అత్యాధునిక 108 అంబులెన్స్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్, ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర - రణస్థలం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎచ్చెర్ల నియోజకవర్గానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో కూడిన రెండు 108 అంబులెన్స్‌లను మంజూరు చేయగా, శుక్రవారం ఎచ్చెర్ల నియోజకవర్గ శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ఈఆర్, విజయ నగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు తో కలిసి రణస్థలం 108 మండల కార్యా లయం ప్రాంగణాల్లో సదరు ఆంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత ప్రభుత్వాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

దుంపల మంగమ్మపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : పూండి గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కందుకూరి వాహిని ప్రియాంక పై అసభ్య పదజాలంతో దూసిస్తూ దాడి చేసిన హెల్త్ ఎడ్యుకేటర్ దుంప మంగమ్మ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధులు నుండి సస్పెండ్ చేయాలని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శు క్రవారం కాశీబుగ్గ డిఎస్పి వి.వెంకట అప్పా రావును కలిశారు. ఈ సందర్భంగా మండలం గోవిందపురం ఆరోగ్య కేంద్రంను జిల్లా మరియు పలాస దళిత ఉద్యోగ సంఘాల జెఏసి నాయకులు సందర్శించారు. మహిళ డాక్టర్ కందుకూరి వాహిని ప్రియాంక పై అదే ఆరోగ్య కేంద్రం కు చెందిన హెల్త్ ఎడ్యుకేటర్ దుంప మంగమ్మ దాడి ఘటన కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా బోనేల గోపాల్, బొకర దుర్యోధన, మిస్కా కృష్ణయ్య, బెలమర ప్రభాకర్, దుర్గాసి గణేష్, రాకోటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో దళిత మహిళా ఉద్యోగులపై ఆది పత్యాలు కులాలు వారు వరుస దాడులుకు పాల్పుడుతున్నారని, అందులో భాగంగానే డాక్టర్ కందుకూరి వాహిని ప్రియాంక పై అదే పీహెచ్ సి కి చెందిన హెల్త్ ఎడ్యుకేటర్ దుంప మంగమ్మ ఆగస్ట్ 25న దాడి చేస్తే జిల్లా అధికార యంత్రా ఒగం నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరించడం సరికాదు అని అన్నారు.ఎక్కడో తూర్పుగోదావరి జిల్లా పాలకొల్లు నుండి పేద ప్రజలకు సేవలు అందించాలని గొప్ప ఆశయం తో శ్రీకాకుళం జిల్లా వస్తె అటువంటి వారిపైన దాడి చేయడం చాలా హేయమైన చర్యని ఖండించారు, ఈ ఘటన పై గత నెల 26న వజ్రపుకొత్తూరు పోలీసులు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే నేటికి ఎఫ్ ఐ ఆర్ వేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, చివరకు జిల్లా దళిత ఉద్యోగ సంఘాల జెఎసి నేతలు జోక్యం చేసుకోనీ పలాస డీఎస్పీ వెంకట అప్పారావును కలిసి ఘటన జరిగిన తీరు దుంప మంగమ్మ వ్యవహరిస్తున్న తీరు వివరించామని ఆయన స్పందిస్తూ ఆమెను అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.తక్షణమే దుంప మంగమ్మ ను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం అరెస్టు చేయాలని,జిల్లా ఉన్నత అధికారులు ఆమెను సస్పెండ్ చేయాలని దళిత ఉద్యోగ సంఘాల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లూరి పద్మలోచన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ఉర్నన అప్పలరాజు, కొత్తపల్లి హిమారావు మందస దళిత నాయకులు, బాధితులు కందుకూరి వాహిని ప్రియాంక, వినయ్ కుమార్, రిచర్డ్స్ బోన్, రెజేటి సుబ్రమణ్యం , డిప్యూటీ తహసీల్దార్ కోర్నన మురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలడం దిమిలి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఎస్.జి.టిగా పని చెస్తున్నా అండవరపు రాజేష్‌కు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజేష్‌కు ఆయన తల్లి రాజులమ్మ భార్య అనిత లకు శాలువా కప్పి సన్మానం చేసి మెమంటో ను అందజేశారు తనతో పాటు తన. కుటుంబాన్ని సన్మానం చెయ్యడం చాలా ఆనందంగా ఉందని ఉత్తమ ఉపాధ్యాయలు రాజేష్ అన్నారు.

రూ.82 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : మండలంలోని యారగాం గ్రామంలో సుమారు రూ. 18.7 లక్షలతో 274 మీటర్ల కాంక్రీట్ రోడ్డును శుక్రవారం కూనా రవికుమార్ ప్రారంభించారు. తొలుత పంచాయతీకి సంబంధించి 82 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కాసేపు ముచ్చటించారు. స్థానిక మహిళలతో స్త్రీ శక్తి పథకంపై కాసేపు మాట్లాడారు. పలువురు మహిళలు యూరియా కొరతగా ఉందని, ఎకరానికి 75 కేజీలు సరిపోవని రవికుమార్ ని విన్నవించారు. రవికుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో సంభాసించి రైతులకు సరిపడా ఎరువులు మంజూరు చెయ్యాలని అన్నారు. అనంతరం సంపాదించి, పెంచి పోసించవలిసిన కొడుకును కోల్పోయి ఇబ్బంది పడుతున్న వృద్ధ దంపతులైన నూక గణపతి రావు దంపతులుకు రాష్ట్ర ప్రభుత్వంచే సీ.ఎం. రిలీఫ్ ఫ్రెండ్స్ నుంచి ఒక లక్ష రూపాయలు చెక్కు పి.యు.సి. చైర్మన్ కూనా రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీ.సీ.సీ.బీ. చైర్మన్ శివాల సూర్యనారాయణ, ఎమ్.పి.డి.ఓ పావని, జిల్లా తూర్పు కాపు సాధికారితా సంఘం అధ్యక్షులు పల్లి సురేష్, మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు, స్థానిక నాయకులు గురువు తిరుమల రావు, గురువు గోవింద, హెచర్ల తవుడు, రావాడ రాము, రావాడ నాగభూషణం, యువత అధ్యక్షులు దవల సింహాచలం, ఎస్.సి సెల్ అధ్యక్షులు ఇల్లాకల ప్రభాకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు పెడాడా మనమ్మ, పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు అరసవెల్లి సన్యాసి రావు, యారాగం టీసీ చైర్మన్ వెలమల రమేష్ మండల టీడీపీ నాయకులు కిల్లి సిద్దార్ధ, కోర్ను సూర్యనారాయణ, నూక కోటేశ్వరరావు, వాడవలస వెంకటేశం, కూటికుప్పల కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయని బృందం, విద్యార్థిని విద్యార్థులు, పలువురు కూటమి నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు : కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ఆదివారం పారిశుద్ధ్యం పర్యవేక్షణలో భాగంగా పలు వార్డులలో పర్యటించారు. 9వ వార్డు నీల్ కమల్ జంక్షన్ లో గల ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం ప్రాంగణాన్ని పరిశీలించి, ఆ స్థలంలో జరిగిన ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను గుర్తించి, సర్వే చేసి నివేదికను ఇవ్వాల్సిందిగా టౌన్ సర్వేయర్ ను ఆదేశించారు. అనంతరం 3వ, వార్డు పద్మనాభపురం, శివాజీ నగర్ కాలనీ లలో పర్యటించి, అక్కడి సమస్యలను నిశితంగా పరిశీలించి, కాలనీలలో రోడ్లకి ఇరువైపులా ఉన్న జంగిల్ క్లియర్ చేసి, శానిటేషన్ మరియు వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు 2వ, వార్డు కోసంగిపురంలో విస్తృతంగా పర్యటించగా అక్కడి ప్రజలు, అంతర్గత సిమెంట్ రోడ్స్ మరియు జాతీయ రహదారి 16 వరకు గ్రావెల్ రోడ్డు కావాలని కోరారని, రోడ్లు కాలువలను త్వరలోనే నిర్మిస్తామని తెలిపానన్నారు. జాతీయ రహదారి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికయ్యే వ్యయ అంచనాలను రూపొందించి, చైర్పర్సన్ బల్ల.గిరిబాబు మరియు ఎమ్మెల్యే గౌతు.శిరీష లకు నివేదిస్తామని చెప్పారు. ఇంటింటి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, మెరుగైన పారిశుద్ధ్యంకు ప్రజా సహకారం అవసరమని సహకరించాలని కమిషనర్ కోరారు.

బాడాన రాజుకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం

విశాలాంధ్ర - పోలాకి : ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడూరు నందు శుక్రవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బాడాన రాజుకు ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు. ఈ మేరకు శ్రీకాకుళంలో అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్, స్థానిక శాసనసభ్యులు గొండు శంకరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్.శశిభూషణ్ రావు మరియు అధికారుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. వినూత్న బోధనా పద్ధతుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. రాజుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, పాగోటి రామకృష్ణ, టి.వి రమణమూర్తి, శ్రీనివాస పట్నాయక్, కేశవ రావు, మక్కా శ్రీనివాసరావు, గుణ శేఖర్, పోలాకి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, శాసపు శివ దేవి, టి.లోకేశ్వర రావు, కె.రాజేశ్వర రావు, పల్లి మోహన్ రావు, కిరణ్ కుమార్, పి.ఉమా భాస్కరరావు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి విద్యార్థులే రేపటి పౌరులు : ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని విద్య శతాపథీ

విశాలాంధ్ర - టెక్కలి : నేటి విద్యార్థులే రేపటి పౌరులని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని విద్య శతాపథీ అన్నారు. మండలం లోని కే.కొత్తూరు అంగన్వాడి కేంద్రంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి చిన్నారులు ఉపాధ్యాయులు వేషధారణలో పాఠాలు చెబుతూ అందరిని అలరించారు. చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో చేసిన వివిధ కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిని విద్య మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యాభ్యాసాలు, క్రమశిక్షణ నేర్చుకొని ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు యొక్క ప్రాముఖ్యతను చిన్నారులకు తల్లిదండ్రులకు వివరించారు. ఉపాధ్యాయుల దినోత్సవ ఉత్సవాలు సందర్భంగా టెక్కలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో తొమ్మిది మంది అంగనవాడి ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినట్లు ఆమె ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో సిహెచ్ స్వాతి (కే కొత్తూరు), హెచ్ బి.నీరజ (దేవీపురం), కె జ్యోతి (మునిగాం), డి.అనిత (ఆది ఆంధ్ర వీధి), కే రాజేశ్వరి (అయోధ్య పురం), టి కృష్ణవేణి (క్రైజోల), పి మణమ్మ (తామరపల్లి), బి.రాజేశ్వరి (మోదుగవలస), సిహెచ్ ఇంద్ర (సీతాపురం) వీరు వస్తున్న సోమవారం టెక్కలి ప్రాజెక్ట్ తరఫున ఉత్తమ అంగన్వాడి ఉపాధ్యాయులుగా ఉన్నత అధికారులు చేతులు మీదుగా అవార్డులను సాధించుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ అధ్యాపకుడు డాక్టర్ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : ప్రతి అధ్యాపకులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ని ఆదర్శంగా తీసుకోవాలని ఐతమ్ చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని స్థానిక ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు లు భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతీ అధ్యాపకుడు డాక్టర్ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకొని విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్ర మైనదని సమాజ నిర్మాణానికి అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. ఐతమ్ కళాశాలలో పలు విభాగాల అధ్యాపకులు ఈ విద్యాసంవత్సంలో పీహెచ్డి పూర్తిచేసిన వారితో పాటు అత్యున్నత ప్రతిభ కనపరచిన అధ్యాపకులకు, పలు అంశాలపై పరిశోధనలు చేసిన వారికి, విద్యార్థులకు అవసరమైన నూతన పుస్తకాలను రచించిన ఆచార్యులకు యాజమాన్యం నగదు పారితోషకంతో పాటు ఘనంగా సత్కరించింది. అలాగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని నిర్వహించిన కళాశాల స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం పొందిన ఉద్యోగ బృందాలకు యాజమాన్యం క్రీడా బహుమతులతో సత్కరించి ప్రోత్సహించారు. ఆరెన్డీ విభాగం డీన్ డాక్టర్ డి.శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, డీన్లు డాక్టర్ డి.విజయ్కుమార్, డాక్టర్ బి.వి.రమణ, డాక్టర్ ఎం.జయమన్మదరావు, డాక్టర్ సి.హెచ్ రమేష్, డాక్టర్ డి.యుగందర్, హెచ్ఒడిలు డాక్టర్ యు.డి.ప్రసన్న, డాక్టర్ కె. కిరణ్ కుమార్, డాక్టర్ ఆర్.శాంతికుమార్, డాక్టర్ పి.దినకర్, డాక్టర్ వి.బి.చంద్రశేఖర్, డాక్టర్ బి.రామారావు, డాక్టర్ వై.రమేష్, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ బి.శివకుమార్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : బాలలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సమాజ గమనానికి మార్గదర్శకులు..సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర కీలకమని సుడా చైర్మన్, జనసేన నాయుకులు కొరికాన రవికుమార్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ కొరికాన రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కొరికాన రవికుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ. జ్ఞానాన్ని పెంపొందించి.. లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహనను కలిగించి, వారిని కార్య సాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ అనే సూక్తి తల్లిదండ్రుల తర్వాత గురువుకు ఉన్న ప్రాధాన్యతను తెలియచేస్తున్నదని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు.. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి, అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలుచేస్తున్నదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందన్నారు.

కొత్తూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర - కొత్తూరు : రిటైర్డ్ ఉపాధ్యాయలు ఆధ్వర్యంలో జసతీయ ఉపాధ్యాయ నోత్సవసం కొత్తూరు ఘనంగా నిర్వహించాఈ సంద ర్భంగా విశ్రాంత ప్రధానో పాధ్యాయులు. ఎద్దు దాసు నాయుడు (దాసు మాష్టారు)ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు ఎస్.మన్నదరావు, జి.డిల్లేశ్వర రావు వై.తిరపతిరావు, బిగుమ్మయ్య, ఎమ్.వి.నరసిం గారావు, ఎస్.అసురయ్య, వి.మాధవ రావు, ఎల్.లక్ష్మణరావు డీ.జమ్మయ జి.వేణుగోపాలరావు కె.రామారావు కే.సీహెచ్.పట్నాయక్, డి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా 'గొండు'

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : 2025 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్‌కు, కోటబొమ్మాళి మండలం, సింహాద్రిపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గొండు నారాయణరావు ఎంపిక అయ్యారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆయినను అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ స్వపనీల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా విద్యాశాఖాదికారి రవిబాబు, ఏ.పీ. సిశశిభూషన రావు సన్మానించారు. ఈయన ఎంపికపై మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయ సంఘాలు,ఆయన పనిచేసిన పాఠశాలల తల్లుదండ్రులు, హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఘనంగా అన్న సమారాధన

విశాలాంధ్ర - హిరమండలం : శుక్రవారం మండల కేంద్రమైన హిర మండలం మేజర్ పంచాయతీ లోని అందవరపు వీధిలో వినాయక చవితి 9 వరోజు సందర్భంగా సుమారుగా 4000 మందికి భారీ అన్నప్రసాద కార్యక్రమం ను కమిటీ సభ్యులు నిర్వహించారు. ప్రతీ ఏటా వినాయక చవితిని పురస్కరించుకొని వినాయకునికి భక్తి శ్రద్దలు తో పూజించి అన్న దాన కార్యక్రమం నిర్వహించడం అనవాయితీ గా వస్తుందని తెలిపారు. గణపతి నవరాత్రులు సందర్భంగా భజన కార్యక్రమంలు సంస్కృతిక కార్యక్రమాలు కమిటీ సభ్యులు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పలాస : పాత జాతీయ రహదారి పలాస మండలం సరియాపల్లి వద్ద ప్రమాదం శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వజ్రపుకొత్తూరు మండలం కొమరల్తాడ గ్రామానికి చెందిన కర్ని వెంకటరమణ (35) మృతి చెందాడు. పలాస నుంచి ద్విచక్ర వాహనంపై కొమరల్తాడ కు వెళ్తున్న కర్ని వెంకట రమణ ఎదురుగా వస్తున్న లాగేజీ ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో కర్ని వెంకట రమణ తీవ్రంగా గాయ పడ్డాడు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రుడిని 108లో పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వెంకటరమణ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా కర్రి సుందర్ రావు

విశాలాంధ్ర - మందస : మండలం భేతాళపురం గ్రామానికి చెందిన కర్రి సుందర్ రావు శుక్రవారం శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియం వేదికపై జిల్లా కలెక్టర్ ఎస్. దినకర్, ఎమ్మెల్యే గోండు శంకర్ చేతులు మీదగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందు కున్నందుకు భేతాళపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలోని మారుమూల తీరప్రాంత భేతాళపురం గ్రామంలో 1994లో విద్యపై అవగాహన లేని రోజుల్లో టి.సత్యనారాయణ,పి. కృష్ణారావు ఉపాధ్యాయులు ద్వారా విద్య అనే ఆయుధంతో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ అయి నాటి నుంచి నేటి వరకు నిరంతరం చదువుకుంటూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 2008 సంపాదించారన్నారు. గ్రామ విద్యాభివృద్ధి కోసం సమజాభివృద్ధి కోసం తన వంతు చాలా కృషి చేసిన ఉపాధ్యాయుడు కర్రి సుందర్ రావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయినందుకు గర్వపడుతున్నామన్నారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడిగా తను పని చేసిన ప్రతీ గ్రామంలో విద్యపై అవగాహన కల్పించి ఆ గ్రామ కమిటీలు ద్వారా సన్మానాలు పొందిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని మేఘవరం పంచాయతీ జీడిపేట గ్రామంలో సుమారుగా 400 డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ జన్ని పరమేశ్వరరావు తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి అచ్చన్న ఆదేశాల మేరకు ఈ కార్డులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సూపర్ సిక్స్ పథకాలు సక్రమంగా అమలు చేస్తూ ప్రజలు బాగోగులు కోసం ఆలోచించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని కొనియాడారు. ఇప్పటికే 4వేల రూపాయలు పెన్షన్ పంపిణీ, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి వివిధ అమలు జరిగాయని, రానున్న రోజులలో ప్రజల కోసం మరెన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి చేయడమే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్వచ్ఛ భారత్ కన్వీనర్ చిట్టి బారీకి లింగరాజు, టిడిపి నేటి సంఘం ఉపాధ్యక్షులు జన్ని ధర్మారావు, గ్రామ ప్రధాన కార్యదర్శి సతివాడ లక్ష్మయ్య, నీటి సంఘం అధ్యక్షులు మల్లేశు, గ్రామపంచాయతీ అధ్యక్షులు కెళ్ళి శ్రీరాములు మరియు కూటమి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గారమ్మ తల్లి ఆలయం వద్ద బోర్ ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం, మరువాడ పంచాయతీలో గల గుడ్డిమీదపేట గ్రామంలో ఉన్న గారమ్మ తల్లి ఆలయం వద్ద, మంచినీటి బోర్ ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మరువాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, మత్స్యకార సంఘం నాయకుడు సూరాడ ధనరాజు, మరువాడ పంచాయతీ వార్డు సభ్యులు, సూరాడ సింహాచలం సూరాడ బాలరాజు, మత్స్యకార యువ నాయకులు సూరాడ కృష్ణ, జోగి పాపారావు, సూరాడ సత్యన్నారాయణ, సూరాడ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో బలమైన పునాది విద్యార్థి దశ

ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రతి విద్యార్థి జీవితంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర వహిస్తారని మన జీవితాలకు గొప్ప పునాది విద్యార్థి దశలోనే నిర్మించేది ఉపాధ్యాయుడు మాత్రమేనని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దూసి ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం మరి ఎక్కడా లేదని అన్నారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది మేధావులు చరిత్రను లిఖించారని తెలిపారు. గురువు గొప్ప తనం తెలియజేసే వ్యక్తి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని వివరించారు. వీధి దీపాల వద్ద విద్యనిచ్చి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి దేశ ఉపరాష్ట్రపతిగా క్యాతినర్జించిన వ్యక్తి పాఠశాల విద్యా ద్వారానే ఎంతటి ఉన్నత శిఖరాలను అధి రోహించారని తెలిపారు. ముందుగా పూర్వపు విద్యార్థి దుప్ప ల గణపతి ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి విగ్ర హాన్ని ఆవిష్కరించారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విగ్ర హానికి, గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో భవనాలను పరిశీ లించారు. స్థానికంగా ఉండే సమస్యలపై ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తమ్మినేని అప్పలనాయుడు, కంచరన లోకేష్, బుడుమూరు సీతారాం, శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

ఆఫ్ షోర్ ప్రజలకు అంకితమే దొరకు నిజమైన నివాళులు : మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రాంతంలో అన్నదాతల సాగునీటి అవసరాలలో భాగమైన ఆఫ్ షోర్ ప్రాజెక్టు ప్రజలకు అంకితమిచ్చినప్పుడే దివంగత నేత హనుమంతు అప్పయ్య దొరకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర 11వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ లో దొర మార్గ్ వద్ద హనుమంతు అప్పయ్య దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలంగా ఉండేందుకు తగిన సహజ వనరులు ఉన్నప్పటికీ ఉద్దాన ప్రాంతానికి సాగునీటి సమస్య ఉందని వంశధార నదీ జలాలతో పాటు మహేంద్ర తనయ నదీ జలాలు వినియోగించుకుంటే మూడు పంటలు పండించే అవకాశం ఉందన్నారు. వంశధార జలాలు వినియోగించు కునేందుకు నేరేడు వద్ద ఒక ప్రాజెక్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వచ్చిన గాని , ఒడిస్సా రాష్ట్ర పాలకులు సుప్రీంకోర్టులో కేసులు వేసి ఈ ప్రాజెక్టు ముందుకు సాగకుండా అడ్డుకున్నారని, అయితే హిరమండలం రిజర్వాయర్ కు గొట్ట బ్యారేజ్ నుంచి వంశధార నీరు వినియోగించడానికి ఒక ఎత్తి పోతల పథకం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వంలో అఫ్ షోర్ ప్రాజెక్టు పనులు పునః ప్రారంభం చేసుకోవడం జరిగిందని, అందుకు సాంకేతికపరమైన కొన్ని అడ్డంకులు అధిగమించి వంశధార, మహేంద్ర తనయ నదుల అనుసంధానం ప్రక్రియ ఉపక్రమించిన నేపథ్యంలో ఎన్నికలు రావడంతో వైసీపీ ప్రభుత్వం మారడంతో ఈ ప్రాజెక్టు అర్ధాంతరంగా నిలిచి పోయిందని డాక్టర్ అప్పలరాజు చెప్పారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం చొరవ చూపి ఈ ప్రాంతానికి వంశధార జలాలతో పాటు మహేంద్ర తనయ నదీ జలాలు అన్నదాతలకు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నాడు దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర రాజకీయ విలువలు కలిగిన ప్రజా నేత నేతగా కొనసాగారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా గత వైసిపి ప్రభుత్వం కూడా సుమారు 700 కోట్ల రూపాయలతో శుద్ధి చేయబడిన జలాలు ప్రతి ఇంటికి సరఫరా అయ్యేవిధంగా వైయస్సార్ సుజల ధార ప్రాజెక్టు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పలాసను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా తెచ్చుకోవడం జరిగిందన్నారు. కోసంగిపురంలో జగనన్న స్మార్ట్ సిటీ, పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, పలాస - కాశీబుగ్గ మున్సిపాలిటీలో కేటి రోడ్డు ఆధునీకరణ, సుమారు 70 కోట్ల వ్యయంతో కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు విజయ్ కుమార్ దొర, హనుమంతు వెంకట్రావు, హనుమంతు రామ్మోహన్ దొర, వైసీపీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్ది బోయిన గురునాథ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు, పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘం వైస్ చైర్మన్ మీసాల సురేష్, నందిగాం మాజీ జడ్పిటిసి కింతలి ధర్మారావు, కౌన్సిలర్లు సనపల సింహాచలం, పలాస మండల అధ్యక్షులు దువ్వాడ రవి, ప్రముఖ వ్యాపారవేత్త మల్ల కృష్ణారావు, దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఆమదాలవలసలో

E.P. No13/2024 O.S. 28/2020

Between :
గొండు తవిటినాయుడు .... వాది
And
1) బడుగు చిన్నారావు....
2) బడుగు పెద్దిరాజు ....ప్రతివాదులు

TO
D1 బడుగు చిన్నారావు
లేటు తండ్రి సూర్యనారాయణ,
డో.నెం. 2-1-48, వెంకటయ్యపేట గ్రామం
ఆమదాలవలస మున్సిపాలిటీ
శ్రీకాకుళం జిల్లా.

ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా పై నెంబరులో గల E.P. పైన తెలుపబడిన సొమ్ము రాబట్టు నిమిత్తం వేసియున్నారు. సదరు యొక్క E.P. పై మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 22-09-2025న ఉదయం గం. 10.30 ని॥లకు వాయిదా అయివున్నది. కావున మీరు పై కోర్టువారి ఎదుట వాయిదా తేదీన స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా డిక్రీ చేయబడును.

ఇట్లు
తమ్మినేని అన్నంనాయుడు
నోటరీ మరియు న్యాయవాది
ఆమదాలవలస
ఫోన్ నెం.9948045727

Date :05-09-2025

కొళాయి ట్యాంక్ క్లీనింగ్

విశాలాంధ్ర - హిరమండలం : శుక్రవారం హిరమండలం మేజర్ పంచాయతీ లోని పెద్ద కోరాడ వీధి త్రాగు నీటి కొళాయి ట్యాంక్‌ను శుభ్రపరచి నట్లు పంచాయతీ ఈఓ మూలభాస్కర్ రావు విలేకరులకు తెలిపారు. త్రాగు నీటి కొళాయిట్యాంక్‌లను ప్రతి నెల బ్లీచింగ్‌తో శుభ్రపరచి పంచాయతీ ప్రజలు కు మంచి త్రాగు నీటిని కొళాయి లు ద్వారా ప్రతీ రోజు ఉదయం విడిచి పెడుతున్నామన్నారు. హిర మండలం మేజర్ పంచాయతీలోని శాని టేషన్ సమస్య అయిన విద్యుత్ వీధి దీపాలు సమస్య అయిన త్రాగు నీటి కొళాయి సమస్యలను ఏవైనా పరిష్కారం ఎప్పటి కప్పుడు చేస్తూనే ఉంటున్నామని ఈ సందర్భంగా ఈఓ తెలియజేశారు.

ఉపాధ్యాయుని వృత్తి చాలా ప్రాముఖ్యమైనది : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఉపాధ్యాయ వృత్తికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురష్కార ప్రధానోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుని వృత్తి చాలా ప్రాముఖ్యమైనదని, విద్యార్థులను ఉత్తమ విద్యార్థులను తీర్చి దిద్దే వారే ఉపాధ్యాయులన్నారు. తరగతులకు ముందు, తరువాత కూడా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడం చాలా కష్టమన్నారు. తరగతిలో బాగా ముందున్న, వెనుకబడిన, మధ్యలో ఉన్న విద్యార్థులు ఉంటారు వారందరినీ ఒకతాటిపైకి తీసుకొని రావటం ఎంతో శ్రమించాలన్నారు. తరగతులు చెప్పడానికి ముందుగా పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని ఉపాధ్యాయులు తరగతులకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో గౌరవం, నిజాయితీ, క్రమశిక్షణ, సమగ్రత, కుటుంబం నేపథ్యం, తదితరమైనవి విద్యార్థులకు ఎంత బాగా తెలియజేస్తే రాబోయే తరాలు అదే బాటలో పయనించడానికి అవకాశం ఉంటాదన్నారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపిఎస్, ప్రొఫెసర్, శాస్త్రవేత్త, తదితరమైన ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొనుటకు ఒక పునాది ఏర్పాటు చేసే విధంగా వారి దృష్టి మల్లే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుని వృత్తికి చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. ఉపాధ్యాయులు మీద అధనపు భారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడమైనదన్నారు. డియస్సీ ద్వారా ఉపాధ్యాయులు నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగం తగ్గించే విధంగా తల్లిదండ్రులకు చెప్పాలని, డ్రగ్స్ వాడకం పైన, టివి చూడటం వంటి వాటిపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని చెప్పారు. ఉపాధ్యాయులందరూ ఈ అంశాలపై తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయు లందలందరికి తెలియ జేయాలని సూచించారు. పండగ వాతావరణంలో ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికి స్ఫూర్తిని దాయకమన్నారు. భారతీయ సాంప్రదాయం గురువే దైవంగా భావిస్తామన్నారు. ఉపాధ్యాయులకు గుర్తింపు, గౌరవం, నూతన వనరులను అందించడం మన బాధ్యతన్నారు. ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని ప్రతీ ఉపాధ్యాయులు బోధించగల వాతావరణం ఏర్పడాలని ఆకాంక్షించారు. ప్రతీ పౌరుడు మంచి బాధ్యత గల పౌరుడుగా, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా సమసమాజ స్థాపనకు ఉపయోగపడే విధంగా తయారు చేయాల్సిన పూర్తి బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన తర్వాత అంకిత భావంతో బోధించాలని ఉద్బోధించారు. 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ జ్ఞాపికతో సన్మానించచారు . ఇన్ చార్జ్ డిఈఓ ఎ. రవిబాబు, ఎపిసి యస్. శశిభూషణరావు, డైట్ ప్రిన్సిపాల్ గౌరీశంకర్, ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈఓలు, ఆమదాలవలస మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ గోవిందరావు, మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, ఉపాధ్యాయులు కుటుంబాలతో హాజరయ్యారు.

గణనాధుని ఆశీస్సులు మెండుగా ఉండాలి

విశాలాంధ్ర - సోంపేట : గణనాధుని ఆశీస్సులు గ్రామస్తులందరిపైనా మెండుగా ఉండాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు కోరారు. ఈ మండలం జింకిభద్ర గ్రామం కాపువీధిలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలకు ఆయన శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ పూజలో పాల్గొని స్వామి వారిని ప్రార్థించారు. అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ ఎంపీపీ దాసుకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోకల బాబూరావు, పెద్దకోట ఆనంద్, పోకల హేమ, రాజాం లక్ష్మణరావు, పోకల అనిల్, పోకల మోహనరావు, బత్తుల శంకరరావు పాల్గొన్నారు.

గేట్ వద్ద మహా అన్నదానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆమదాలవలస గేటు దరిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన అన్న దానంలో భక్తు లు విరివిగా పాల్గొన్నారు. సుమారు 12 గంటల నుంచి మూ దు గంటల వరకు అన్నదాన కార్యక్రమం జరిగింది. సుమారు 5000 మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. ప్రతీ ఏటా ఘనంగా నిర్వహించే వినాయక చవితి కార్యక్రమాన్ని ఆదివారం గ్రహణం పడనున్న కారణంగా శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి విస్తృత ప్రచారం నిర్వహించి నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పట్టణం లోని ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కావ డంతో అన్నదానం ప్రాధాన్యత మరింత సంత రించుకుంది. తప్పెటగుళ్ళు కోలాటం వివిధ వ్యాసా ధారణలతో శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని ముగించారు.

వేడుకగా కూటమి నేతల ప్రమాణ స్వీకారాలు

విశాలాంధ్ర - సోంపేట : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలస్థాయిలో పార్టీకి సంబంధించిన పదవులతో పాటు వివిధ సంస్థలకు సంబంధించిన నామినేటెడ్ పదవులను స్వీకరించిన కూటమి నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు శుక్రవారం సోంపేటలో వేడుకగా నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు, పరిశీలకునిగా హాజరైన కలమట వెంకటరమణ, తదితరుల సమక్షంలో పదవులు పొందిన నేతలు ప్రమాణ స్వీకారాలు చేశారు. మండల టీడీపీ అధ్యక్షునిగా మద్దు కుమార్ నేతృత్వంలో ఆయన తొలి ప్రమాణ స్వీకారం చేయగా మండల పార్టీ కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే పట్టణంలోని కోదండ రామ ఆలయ ట్రస్ట్ కమిటీ ఛైర్మన్‌గాబీన ఆనంద్ ప్రమాణ స్వీకారం చేశారు. కంచిలి ఎఎంసి ఛైర్మన్‌గా మద్దిల విజయలక్ష్మి, పీఏసీఎస్ ఛైర్మన్‌గా భిన్నల జగన్నాథం ప్రమాణస్వీకారాలు చేశారు. ఇలా వివిధ కేటగిరిల్లో పదవులు పొందిన వారంతా ఉత్సాహంతో చేపట్టిన పదవులకు అంకిత బద్దులమై తమ పదవీ కాలంలో ఎటువంటి అవినీతికి అవకతవకలకు ఆస్కారం లేకుండా సమాజ శ్రేయస్సే లక్ష్యంగా సామాజిక అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిజాయితీగా పనిచేస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో, క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో పని చేసి ప్రతిఒక్కరూ అందుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సూరాడ చంద్ర మోహన్, చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, బీన ఈశ్వరరావు, పొందూరు రాజు, ఎర్ర జోగారావు, దూసి మధు, కాంచన రాఘవదాసు, నాయకులు హాజరయ్యారు.

సమాజంలో ఉత్తమ స్థానం ఉపాధ్యాయులదే

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : నేటి సమాజంలో ఉత్తమ స్థానం ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎం.ఈ.ఓలు ఏర్పాటు చేసిన గురుపూ జోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు మహోన్నత వ్యక్తిత్వం కల్గినవారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి. భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని తెలిపారు. ఈ సంధర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, పొందర, కూరాకుల కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, దామోదర నర్సింహులు, ఎ.ఎం.సి ఛైర్మన్, పాగోటి ఉమామహేశ్వరీ, వంశధార డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, బతకల సంతోషి, గొలివి రామారావు, సరిపల్లి మధుసూధనరావు, బెవర రాము, జామి వెంకటరావు, పీస కృష్ణ, పూతి రమణ, బలగ ప్రహర్షకుమార్, పుచ్చల కల్పన పాల్గొన్నారు.

రజకులకు ప్రభుత్వం రక్షణ చట్టం కల్పించాలి

రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము

విశాలాంధ్ర - శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామానికి చెందిన రజకులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని అలాగే హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శుక్రవారం రిమ్స్‌లో ఉన్న బాధితులను పరామర్శించి విషయాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధితులకు అండగా రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్మన్ సావిత్రి, సభ్యులు అండగా ఉంటారని తెలిపారు. రజకులకు ఎటువంటి రక్షణ చట్ట లేకపోవడం వలన తరచూ రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట రజకులపై దాడులు జరుగుతున్నాయని కావున ప్రభుత్వం రజకులకు రక్షణ చట్టం కల్పించి ఆదుకోవాలని కోరారు. రజకులు పై దాడి చేసి ఒకరిని హత్య చేసి కుటుంబ సభ్యులపై దాడి చేయడాన్ని ఇది హేయమైన చర్యని అన్నారు. రజకులకు రక్షణ చట్టం లేకపోవడం వలనే ఇటువంటి చర్యలకు పెత్తందారులు పాల్పడుతున్నారని అందుకే రజకులకు చట్టం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హత్యకు గురైన రజక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని రాము ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కొత్తవలస గ్రామ రజకులకు అన్ని విధాలుగా రక్షణ కల్పించాలని బాధితులతో కలిసి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము శ్రీకాకుళం ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు నౌపడ రామారావు, జిల్లా సంఘం నాయకులు సోపేటి రామారావు, జొన్నాడ భాస్కరరావు, అరసవల్లి సత్యనారాయణ, అప్పారావు తదితరులు ఉన్నారు.

శిష్యులు ఉన్నత లక్ష్యాలు సాధించి నప్పుడే గురువుకి సంతృప్తి

- ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్
- మార్గ నిర్దేశకులు గురువులు... ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : శిష్యులు ఉన్నత లక్ష్యాలు సాధించి నప్పుడే గురువుకి సంతృప్తి కలుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి ఎల్ ఎన్ మూర్తి కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామరావు మాట్లాడుతూ సమాజ మార్గం నిర్దేశకులు ఉపాధ్యాయులని నేడు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఎంతో అవసరమని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి 1,2 ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ మాట్లాడుతూ నాటి తరంలో బ్రతకలేక బడిపంతులు అనే స్థాయి నుండి నేటి తరానికి బ్రతుకు నేర్పిన బడిపంతులుగా ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధి చెందిందని అన్నారు. నేడు ఉపాధ్యాయ వృత్తి ఒత్తిడితో కూడుకున్నదని పలువురు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు చేపట్టి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం ఎంఈఓ 1,2 ధనుంజయ మజ్జి,సనపల రామకృష్ణ లతో పాటు పలువురు ఉపాధ్యాయులను మండల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్, ఉషోదయ యువజన సంఘ సభ్యులు మొర్రి ఆదినారాయణ, చక్రధర్, విశ్రాంత ఉపాధ్యాయులు డిల్లేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పలాసను ఉద్దానం జిల్లాగా నామకరణం చేయాలి

విశాలాంధ్ర - కవిటి : నూతనంగా ఏర్పాటు చేసే జిల్లాలలో పలాస జిల్లాను ఉద్దానం జిల్లాగా నామకరణం చేయాలని కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్లు బార్ల చిన్నబాబు, అట్టాడ రవిబాబ్జితో పాటు పలువురు ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడుకు వినతి పత్రం అందజేశారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, ప్రభుత్వ బీసీశాఖ అధికారులు, జాయింట్ మేనేజర్, ఉమాదేవి ఆధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టతో కలిసి బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 12 ప్రధాన అంశాలతో కూడిన అజెండాను ప్రభుత్వం దృష్టిలో ఉంచారు. అందులోభాగంగా ఉత్తరాంధ్ర, శ్రీకాకుళం జిల్లా, శ్రీముఖలింగం గ్రామంలో గత పూర్వికుల నుండి నేటి వరకు ఆచారంగా కార్తీక పౌర్ణమిలో వస్తున్న బాలియాత్రను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించవలసిందిగా కోరారు. కార్పొరేషన్ డైరెక్టర్లు సూచనలు మేరకు వారి ప్రాంతాలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని మరియు కార్పొరేషన్ ప్రత్యేక నిధులు, వసతులు సమకుర్చే సమాజకవర్గాని ఆర్థికంగా బలోపేతం చేయవలడిందిగా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దుర్యోదన, సనపల వరప్రసాద్రావు, మామిడి దుర్గారావు, మొజ్జాడ నాగరాజు, నాంబాడి సీతారామా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఏఎంసీ చైర్మన్‌కు ఎంపీ కలిశెట్టి పరామర్శ

విశాలాంధ్ర - లావేరు : మండల కేంద్రం లావేరు పంచాయతీ కేశవరాయపురం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు ఎచ్చెర్ల ఏఎంసి మాజీ చైర్మన్ యినవకుర్తి తోటయ్యదొర ను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం పరామర్శించారు. తోటయ్యదొర కు ఇటీవల ప్రమాదవశాత్తు జారీ పడి పోవడంతో చెయ్యి విరిగిపోవడంతో ఆ విష్యం తెలుసుకున్న ఎంపీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకుని దయ నందిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొవాలని ఆకాం క్షించారు. ఎంపీతో పాటుగా లావేరు మాజీ సర్పంచ్ మాకన శంకరరావు, లంకలపల్లి శ్రీనువాసురావు, యినపకుర్తి భాస్కరరావు, మాజీ జడ్పీటిసి ఎన్.త్రినాధరావు, ఎల్.నరేష్ ఐ సీతారామరాజు, లంకలపల్లి గోవిందరావు, ఆర్ కృష్ణ ఆగత మాలచ్చి తదితరులు ఉన్నారు.

ముగిసిన వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గం పరిధి పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు వజ్రపు కొత్తూరు, పలాస, మందస మండలాల్లో తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో భక్తులు యువత వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పట్టణ ప్రాంతాల్లోనూ సాంస్కృతిక,అన్నదాన కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. శుక్రవారం అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించి వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం

విశాలాంధ్ర - పలాస : ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలాస - కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు 2,000 రూపాయలు నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే 8 మంది సీనియర్ ఉపాధ్యాయులను అలాగే పలాస ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ఉత్తమ సేవలందిస్తు ఉత్తమ డాక్టర్ గా రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చేనాయుడు చేతుల మీదుగా సత్కారం పొందిన లయన్ డా.తమ్మినాన పాపినాయుడులను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు సిందిరి మధు, కార్యదర్శి తమ్మినాన మాధవరావు, కోశాధికారి నెమలిపురి. అప్పారావు, పైల, జవహర్, దువ్వాడ ఉమా మహేశ్వర రావు, టీ వై రెడ్డి, సుడియా సత్యన్నారాయణ, హె చ్. వై దొర,విద్యార్థుల తల్లిదండ్రులు,, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహజ సేంద్రియ ఉత్పత్తులతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో సాగు చేసిన పంటలతో తయారయ్యే సేంద్రియ ఉత్పత్తులే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందిస్తాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని రైతుబజారు వద్ద శుక్రవారం డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటైన మూడు సేంద్రియ ఉత్పత్తుల మొబైల్ వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా, కంపోస్టు, పచ్చిరొట్ట వంటి జీవ ఆధారిత ఎరువులతో పండించే పంటలతో వచ్చే ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని వివరించారు. ప్రజారోగ్య రక్షణలో భాగంగా ఈ ఉత్పత్తులను అందించడం ప్రభుత్వం సంకల్పమని, ప్రజలు వీటిని విస్తృతంగా ఉపయోగించుకోవాలని కోరారు. కాలుష్యాన్ని తగ్గిస్తూ, నేల సారాన్ని కాపాడుతూ, రైతులకు లాభదాయకంగా, వినియోగదారులకు ఆరోగ్యకరంగా ఉండే ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రసాయనాలతో పండిన ఆహారం వల్ల కలిగే అనారోగ్యాలు, సాగు భూముల సార క్షీణత వంటి సమస్యలకు పరిష్కారంగా సేంద్రియ ఉత్పత్తులు మారుతున్నాయని ఆయన అన్నారు. అంతర్జాతీయంగా కూడా సేంద్రియ ఉత్పత్తులకు డిమాండ్ పెరగడం ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారి. హరినాధ్ పార్థీవదేహానికి నివాళులర్పించిన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ఇందిరానగర్‌లో ఉన్న ప్రముఖ పండ్ల వ్యాపారి, పొట్నూరు హరినాధ్ పార్థీవ దేహానికి శుక్రవారం వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్, ఆయన సోదరులు, ధర్మాన రామదాస్, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గత కొన్నేళ్ళుగా అనారోగ్యంతో సతమతమవుతున్న హరినాధ్ గురువారం విశాఖపట్నం ప్రైవేట్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. పండ్ల వ్యాపారంలో తనదంటూ ఒక ముద్ర వేసుకున్న హరినాధ్ అందరివాడిగా ఉండేవారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, కృష్ణదాస్, మృతుడు, హరినాధ్ కుమారుడైన పొట్నూరు సాయిప్రసాద్‌కు ఆయన సోదరులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. పండ్ల వ్యాపారి, హరినాధ్‌ను పరామర్శించిన వారిలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు, ఎంపిపి, ఆరంగి మురళీ ధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, తంగుడు జోగారావు, చీపురు కృష్ణ మూర్తి, ముద్దాడ బైరాగినాయుడు, పాగోటి రాజారావు, పొట్నూరు కృష్ణప్రసాద్, కనపల శేఖర్‌రావు, పొట్నూరు నీలం, దండి జయప్రకాష్, గంట్యేటి రమణయ్య, పొట్నూరు పృథ్వీ పాల్గొన్నారు.

ఉద్దానం ప్రాంతంలో ఎలుగుబంట్లు సంచారం..ఎలుగు దాడిలో ఒకనికి గాయాలు

విశాలాంధ్ర - మందస : మండలం ఉద్దానం ప్రాంతంలో ఎలుగుబంట్లు సంచారంతో ఉద్దానం రైతాంగం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఉదయం నారాయణపురం గ్రామానికి చెందిన గోరకల పాపారావు పై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. బాధితుడు జీడి కొబ్బరి తోటలకు వెళ్లి చిన్న నారాయణపురం నుంచి స్వగ్రామానికి వస్తుండగా ఎలుగుబంటి హఠాత్తుగా దాడి చేసింది. దీంతో బాధితున్ని హరిపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో గ్రామస్తులు వైద్యం నిమిత్తం చేర్పించారు. కాగా ఉద్దానం ప్రాంతంలో ప్రజలు ప్రయాణించాలన్న రైతాంగం వ్యవసాయ పంట పొలాలకు వెళ్లాలన్న ఎలుగుబంట్లు బెడదతో తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. దశాబ్దాలు తరబడి ఎలుగుబంట్లు ఉద్దానం ప్రాంతంలో సంచరించడం తోపాటు వందలాది మంది ప్రజలు రైతాంగం పై ఎలుగుబంట్లు దాడులు చేస్తుండటంతో గాయాలు పాలవుతున్నారు. అనేక మంది అంగవైకల్యం పాలయ్యారు. ఉద్దానం గ్రామాల్లో ఎలుగుబంట్లు దాడులతో పలువురు మృత్యువాత పడిన సంఘటనలు ఈ ప్రాంతంలో కో కొల్లాలుగా ఉన్నాయి. ఎలుగుబండ్ల దాడులనుంచి తమను రక్షించాలని అటవీ శాఖను సంవత్సరాల తరబడి ఉద్దానం ప్రాంతం ప్రజలు రైతులు కోరుతున్నప్పటికీ పరిష్కారం కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలం చిట్టివలస గ్రామానికి చెందిన నగిరి పూర్ణ (22) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమదాలవలస పోలీసులు తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం మృతురాలు పూర్ణ ఆమదాలవలస పట్టణం ఐజే నాయుడు కాలనీకి చెందిన సాయి పల్లి మధుసూదన్ రావు తో నాలుగు నెలలు క్రితం వివాహం జరిగింది. అయితే అప్పటినుంచి భర్త అత్తమామలు వరకట్నం తేవాలని రోజు వేధిస్తుండేవారు అని దీంతో ఆమె అత్త వారి ఇబ్బందులు తాళలేక పుట్టింటికి వచ్చేసింది. తల్లిదండ్రులతో కలిసి ఆగస్టు 17వ తేదీన వేధింపులు పై ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు ఇరు వర్గాల మధ్య కూర్చోబెట్టి నచ్చచెప్పి ఆమెను అత్తవారింటికి పంపించారు. అయితే మళ్లీ వరకట్న వేధింపులు చేయడంతో ఆమె ఇంటికి వచ్చేసింది. కన్నవారి ఇంటిలో ఉన్న అత్త వారి ఒత్తిడి తట్టుకోలేక ఈనెల రెండవ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడంతో శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం మృతి చెంది నట్లు వైద్యులు ధ్రువీకరించారని పోలీసులు తెలిపారు. వరకట్న వేధింపులు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు. మృతురాలి తండ్రి నవీన్ సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి వివేకానంద తెలిపారు.

గంగారాం గ్రామంలో విశ్రాంత గురువులకు సన్మానం

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు భవిష్యత్తు... మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, గంగరాం గ్రామ టిడిపి అధ్యక్షులు మురపాల ప్రకాశరావు, బూత్ ఇన్చార్జ్ వీరఘట్టం శివరావు అధ్యక్షతన విశ్రాంత గురువులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేతులు మీదుగా అందుకున్న అవార్డు గ్రహీత పేడాడ రాంబాబు మాస్టారు, టెంక చలపతిరావు మాస్టారు, కొర్రాయి చలపతిరావు మాస్టారు లను శుక్రవారం ఉదయం ఉదయం 10 గంటలకు గంగరాం ఎంపీయుపి స్కూల్ ఆవరణలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లఖందిడ్డి మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు, కర్రి చెల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్రి అప్పారావు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప విద్యావేత్తని ఆయన విద్య మరియు ఉపాధ్యాయ వృత్తికి ఎంతో విలువనిచ్చారని అన్నారు. తన పుట్టినరోజును వ్యక్తిగతంగా కాకుండా ఉపాధ్యాయులను గౌరవించే దినోత్సవంగా జరుపుకోవాలని ఆయన కోరారని ఆయన కోరిక మేరకు ఆయన పుట్టినరోజు నాడే ఉపాధ్యాయుల దినోత్సవం గంగారం గ్రామానికి చెందిన ముగ్గురు విశ్రాంత ఉపాధ్యాయులను గంగారం గ్రామ టిడిపి నాయకులు, ప్రజలు పెద్దలు సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకోసం, ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికు కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కూడా బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, గంగారం సర్పంచ్ పేడాడ వెంకటరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లండ సుజాత వసంతారావు, నీటి సంఘాల డైరెక్టర్ టెంక రాంబాబు, కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ యాలాల ఆదినారాయణ, వీరగట్టం వెంకటరావు, కొనారి రాము,సుంకరి గణపతిరావు, కొర్రాయి రామారావు, కొర్రాయి అప్పన్న, లండ చిన్నారావు, ఉంకిలి మల్లిబాబు, విద్యాకమిటీ చైర్మన్ సకలా భక్తుల శిరీష, ఉప చైర్మన్ సుంకరి ఆమని, అంగన్వాడీ టీచర్స్ ఎండ నాగరత్నం, సంపతిరావు శ్రీలతతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
శ్రీకాకుళం
శనివారం 6, సెప్టెంబర్, 2025

రక్తదానం పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : రక్తదానం పట్ల ప్రజల్లో పూరి స్థాయిలో చైతన్యం కల్పించాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలో మతం వీధిలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఎం.ఎం గోల్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ మనం చేసే రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానం చేస్తుందని,

రక్తదానం చేసిన సాహుకారు తిరుపతిరావుకు మరో 15 మందికి మోక్ష బ్లడ్ సెంటర్‌కు చెందిన ధృవపత్రాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్ వూణ్ణ వేంకటేశ్వరరావు, తాళాభక్తుల గోవిందరావు, రావాడ గణపతిరావు, వారణాశి మురళీ పాల్గొన్నారు.

హత్యకు గురైన బంగారం బ్రోకర్..పార్వతీశం గుప్త

పెద్దపాడు సాగనీటి కాలువలో లభించిన మృతదేహం

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలోని లచ్చుమన్నపేట వీధికి చెందిన బంగారం బ్రోకర్, పొట్నూరు వేంకట పార్వతీశం గుప్త హత్యకు గురయ్యారు. గత ఆగస్టు నెల 26వ తేదీన విశాఖపట్నానికి బంగారం కొనుగోలుకు తన కారు డ్రైవర్, సంతోష్‌తో బయలుదేరిన మృతుడు, పార్వతీశం గుప్త తన స్వగృహానికి రాకపోవటంతో తన కుటుంబ సభ్యులు ఆగస్టు నెల 30వ తేదీన నరసన్నపేట పోలీస్ స్టేషన్‌లో పార్వతీశం గుప్త కనబడటం లేదని ఆయన సోదరుడు, మన్మధరావు ఫిర్యాదు చేశారు. నాటి నుండి నేటి వరకూ గుప్త కోసం అన్వేషణ ప్రారంభించిన నరసన్నపేట పోలీసులు శుక్రవారం శ్రీకాకుళంలోని పెద్దపాడు గ్రామ సమీపంలో ఉన్న రామిరెడ్డి గెడ్డలో పార్వతీశ్వం గుప్త మృతదేహాన్ని కనుగొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఆగస్టు 26వ తేదీన విశాఖపట్నంలో సుమారు రూ. 2కోట్లు విలువైన బంగారం బిస్కెట్లు కొనుగోలు చేసి, తిరుగు ప్రయాణంలో నరసన్నపేట వస్తున్న పార్వతీశం గుప్తను కారు డ్రైవర్, సంతోష్ తన స్నేహితుడు, ఆదిత్య కార్ డెకార్స్ యజమాని, రాజుతో కలిసి, ముందస్తు ప్రణాళిక ప్రకారం హత్య చేసారు.

పెద్దపాడు సమీపంలో కారు రిపైర్‌కు గురైందని చెప్పి, పార్వతీశం గుప్తను కాలువ ప్రక్కనున్న సర్వీస్ రోడ్డుకు తీసుకువచ్చారు. అక్కడే గుప్తను హతమార్చి, ప్రక్కనున్న కాలువలో మృతదేహాన్ని పడవేశారు. జిల్లా ఎస్పీ, కె.వి.మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళంలోని వలు ప్రాంతాల్లో గుప్త మృతదేహం కోసం నరసన్నపేట సి.ఐ, ఎం.శ్రీనివాసరావు, పెద్దపాడులోని రూరల్ పోలీస్ స్టేషన్, సి.ఐ, కె.పైడపునాయుడు తమ పోలీసుల సహకారంతో వెతుకుతుంటే శుక్రవారం ఉదయం గుప్త మృతదేహాన్ని కనుగొన్నారు. అనంతరం మృతుడు, గుప్త కార్ డ్రైవర్, సంతోష్‌ను పోలీసులు విచారించగా చెప్పిన వివరాలు మేరకు ఆదిత్య కార్ డెకార్స్ యజమాని, రాజును అదుపులోకి తీసుకొని, శ్రీకాకుళం కోర్టులో హాజరు పరిచారు. తర్వాత గుప్త మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

గురువుని పూజించటం, గౌరవించడం మన బాధ్యత

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : మండలంలోని చిన్నకాగితాపెల్లి పంచాయతీ జిల్లా పరిషిత్ ఉన్నత పాఠశాలలో గురువు తిరుములరావు చే నిర్మితమైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో స్థానిక ఎమ్. ఎల్. ఏ. మరియు పి. యు. సి. చైర్మన్ కూనా రవికుమార్ పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో కూనా మాట్లాడుతూ భారత దేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు సెర్వేపల్లి రాధాకృష్ణన్ అని కూనా రవికుమార్ కొని యాడాడు. అతను గతంలో భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా పనిచేశారని. అతను కలకత్తా విశ్వవిద్యాలయంలో కొన్నేళ్లు సేవలనందించారని కొని యాడారు. గతంలో పలుమార్లు చిన్న కాగితాపెల్లి పాఠశాలకు రమ్మని తిరుముల రావు కోరారని గురు పూజోత్సవం నాడు ఈ పాఠశాలలో గురువులుతో గడిపే అవకాశం రావటం ఆనంద కరమణి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న నూటికి దెబ్బైరెండు శాతం

విద్యార్థులకు ప్రభుత్వ కొలువులు ఉన్నాయని. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థికి 10వ తరగతిలో రాష్ట్రంలో మొదటి ర్యాంకు రావటం గర్వకారణమని రవికుమార్ తెలిపారు. సర్వేపెల్లి గూర్చి, గురువులు ను ఉద్దేశించి మాట్లాడిన విద్యార్థునులను ప్రశాంసించి పూలమాల వేసి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి వసుతులు కల్పిస్తున్నామని, ఈ సౌకర్యాలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. బాల బాలికల సంబంధించి అసం పూర్ణంగా ఉన్న మరుగుదొడ్లను ప్రత్యేక నిధులు ద్వారా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్లాహరీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచెయ్యాలని ఆదే శించారు. ఈ నాటి ఈ కార్యక్రమం ద్వారా ముప్పై మంది గురువులను సన్మానించే అవకాశాన్ని కల్పించిన గురువు తిరుములకు ధన్యవాదాలు తెలియజేసారు. ఉపాధ్యాయ బృందానికి నమస్కారాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాలా సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి బాలరాజు, జిల్లా తూర్పు కాపు సాధికారితా సంఘం అధ్యక్షులు పల్లి సురేష్, మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు, యువత అధ్యక్షులు దవల సింహాచలం, ఎస్. సి సెల్ అధ్యక్షులు ఇల్లాకల ప్రభాకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు పెదాడా మనమ్మ, పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు అరసవెల్లి సన్యాసి రావు, యారాగం టీసీ చైర్మన్ వెలమల రమేష్ మండల టీడీపీ నాయకులు కిల్లి సిద్ధార్థ, కోర్ణు సూర్యనారాయణ, నూక కోటేశ్వర రావు, వాడవలస వెంకటేశం, కూటికుప్పల కోటేశ్వర రావు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యా యని బృందం, విద్యార్థిని విద్యార్థులు, పలువురు కూటమి నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సర్వేపల్లి రాధాకృష్ణ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలంలోని అన్ని పాఠ శాలల్లో ఉపాధ్యాయ దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం బొరివంక, బిజీ పుట్టుగ, ముత్యాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంలు సనవల రామకృష్ణ, బాబు రావు,ఈశ్వర రావు ఆధ్వర్యంలో కవిటి ఎస్‌విజె విద్యాసంస్థల్లో మేనేజ్మెంట్ బివివి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం చంటిపుట్టుగ గ్రామంలో శ్రీ సత్య సాయి భజన మండలి చండి పుట్టుగ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వ హించారు. కంటి వైద్యులు ఎం.లక్ష్మణరావు , ఆర్ శ్రీనివాసరావు, వీ ఆకాష్ 80 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి 30 మందికి కళ్లద్దాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి సిబ్బంది, సత్య సాయి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

సాగు, తాగు నీరు అందించడమే అప్పయ్య దొర ఆశయం

విశాలాంధ్ర - పలాస : రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందించడమే దివంగత నేత హనుమంతు అప్పయ్యదొర ఆశయమని ఆయన ఆశయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ అన్నారు. శుక్రవారం అప్పయ్యదొర 11వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి తన అనుచరులతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శివారు ప్రాంతాలకు సాగు, తాగు నీరు అందించి మూడు పంటలు పండించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వీలుగా అప్పయ్య దొర దొర ఆఫ్సోర్ రిజర్వాయర్ ను రూపకల్పన చేశారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో 60 శాతం పనులు పూర్తి చేయడం జరి గిందన్నారు. దురదష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయన్నారు.

ఘనంగా మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పట్టణంలో శుక్రవారం ముస్లింలు మిలాద్ ఉన్ నబి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకుని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మూడవ నెలలో 12వ రోజున పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా కస్పా మసీదు, లాలాపేట మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి, మహమ్మద్ ప్రవక్త బోధనలు, జీవితాన్ని స్మరించుకున్నారు. మహమ్మద్ ప్రవక్తను కీర్తిస్తూ కీర్తనలతో పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద జోహార్ ఖాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మార్గం అనుసరణీయమని, శాంతి, దయ, మానవత్వం, ప్రేమ మార్గాన్ని అనుసరించడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అలీం ఖాన్, హెచ్.ఎం అబ్దుల్లా, బషీర్, షకీల్ ఖాన్, ఫరీద్ ఖాన్, పర్వేజ్, మస్తాన్, మనన్, ఇర్ఫాన్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య.... ఉన్నత స్థాయికి తీసుకువెళ్తుంది

విశాలాంధ్ర - నరసన్నపేట : విలువలతో కూడిన విద్య విధ్యార్థులకు తమ జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్తుందని సంపత్ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, గణపతిరావు అన్నారు. శుక్రవారం స్థానిక కళ్యాణ మండపంలో కళాశాల ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన గతంలో కళాశాలలో చదువుకొని ఎస్‌జిటిలో 8వ ర్యాంకు పొందిన వాన స్వాతికి, ఎస్‌జిటిలో 17వ ర్యాంక్ సాధించిన బి.గాయిత్రికి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన బాడాన రాజుకు దుశ్శాలువతో, పూలమాల వేసి, సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, వెలమల భాస్కరరావు, బోర రామారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చెయ్యడం అన్యాయం

జైల్‌లో మిథున్ రెడ్డితో ములాఖాత్ అయిన తమ్మినేని

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చెయ్యడం అన్యాయమని నేరం రుజువు కాకుండా యిన్ని రోజులు జైల్లో పెట్టడం కక్ష సాధింపు చర్య అని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం రాజమ హేంద్రవరం సెంటర్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ములకత్ అయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ మీరు ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఎన్ని రోజులు జైల్లో పెట్టిన కడిగిన ముత్యంలా ఆయన తిరిగి వస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కళింగ కుల అధ్యక్షులు దుంపల లక్ష్మణరావు సీనియర్ న్యాయవాది సింగుపురం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యోగా ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీకాంత్ బృందం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఇండియా యోగా ఫెడరేషన్‌కు అనుబంధమైన రాష్ట్ర యోగా ఫెడరేషన్ ఈ నెల 6,7 తేదీల్లో నిర్వ హించనున్న 50 ఆంధ్రప్రదేశ్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో పాల్గొనే అవ కాశాన్ని శ్రీకాంత్ మహంతి బృంధం దక్కించు కుంది. 14-18 ఏళ్ళ విభాగంలో పాలేపు సాయి జగదీష్, 25-30 ఏళ్ళ విభాగంలో ప్రముఖ యోగా శిక్షకుడు శ్రీకాంత్ మహంతి పాల్గొననున్నారు. ఆగస్టు 29 నుండి 31 వరకు నాగపూర్‌లో జరిగిన జాతీయ యోగా పోటీల్లో శ్రీకాంత్ మహంతి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ మేరకు వారిద్దర్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ తన కార్యాలయంలో శుక్రవారం అభినందించి, రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో ఇచ్ఛాపురం ఖ్యాతిని చాటాలని, అంతర్జాతీయ పోటీలకు ప్రయత్నాలు చేయాలని కోరారు. పశ్చిమ గోదావరి ద్వారకా తిరుమల క్షేత్రంలోని కాపు కళ్యాణ మండపం వేదికగా జరిగే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు శుక్రవారం శ్రీకాంత్ బృందం పయనమైంది.

మూగజీవాలను కాపాడిన అగ్నిమాపక శాఖ

విశాలాంధ్ర - సోంపేట : అగ్నిమాపక శాఖ కేవలం అగ్నిప్రమాదాలను నియంత్రించడానికే కాకుండా ప్రమాదంలో చిక్కుకున్న మూగజీవాలకు రక్షించడంలోను తమదైన పాత్రను పోషిస్తున్నారు. ఇందులో భాగంగానే సోంపేట అగ్నిమాపక అధికారి ఆర్.సూర్యారావు నేతృత్వంలో శుక్రవారం ఒకేరోజు రెండు వేర్వేరు ప్రమాదాల్లో చిక్కుకున్న ఒక ఆవు దూడ, మేకను ప్రమాదం నుంచి కాపాడగలిగారు. కంచిలి మండలం బంజరి నారాయణ పురం గ్రామంలో 45 అడుగుల లోతైన నూతిలో మేక పడిపోవడంతో ఆ గ్రామం నుంచి కాల్‌కు వెంటనే స్పందించి సిబ్బందితో వెళ్లారు. తాళ్ల సహాయంతో నూతిలోకి దిగి మేకకు ఎటువంటి గాయాలు లేకుండా మేకను సురక్షి తంగా బయటకు తీసుకు వచ్చారు. అలాగే సోంపేట మండలం బెంకిలి గ్రామం నుంచి రిస్క్‌కాల్ వచ్చిన వెంటనే సిబ్బందితో హుటాహుటిన వెళ్లి నేలబావిలో పడిపోయిన ఆవు దూడను కూడాను సురక్షితంగా బయటకు తీయగలిగారు. ఈ రెండు ప్రమాదాల్లోను చాకచ క్యంగా వ్యవహరించి మూగజీవాలను కాపాడిన అగ్నిమాపక అధికారి సూర్యారావును, సిబ్బందిని ఆయా గ్రామాల రైతులు అభినందించారు.

ఎల్‌ఎల్‌ఎం పట్టాను అందుకున్న సర్పంచ్ సతీమణి చారుమతి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : విశాఖపట్నంలో శుక్రవారం జరిగిన దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సంయుక్త స్నాతకోత్సవాలు సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, నిమ్మాడ గ్రామ సర్పంచ్ కింజరాపు సురేష్ బాబు సతీమణి కింజరాపు చారుమతి సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ వి.నరసింహ చేతుల మీదుగా "ఎల్.ఎల్.ఎం పట్టా"ను అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చ నాయుడు, కుటుంబ సభ్యులు, ప్రముఖులు, గ్రామస్తులు చారుమతిని అభినందించారు.

విద్యార్థి అభ్యున్నతిని ఆకాంక్షించే దివ్య చైతన్య స్ఫూర్తి గురువు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జ్ఞాన శక్తితో, ఉదాత్తమైన యుక్తితో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ వారి అభ్యున్నతిని ఆకాంక్షించే దివ్య చైతన్య స్ఫూర్తి గురువు అని, అందుకే గురువును దేవునితో పోలుస్తారని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోతల దుర్గారావు, రాష్ట్ర జంగమ సాధికార కమిటీ చైర్మన్ విభూతి సూరిబాబు అన్నారు. నగరంలోని దండివీధి ప్రాథమిక పాఠశాలలో శ్రీకాకుళం జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, మరియు జాప్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 'ఆచార్యదేవోభవ' అంటూ వేదం గురువుకు దైవ సమాన స్థాయిని కల్పించిందన్నారు. అజ్ఞానాన్ని నిర్మూలించి, విజ్ఞాన కుసుమాల్ని గుబాళింపజేసే ఉత్తమ స్థానం ఆచార్య పీఠం. గురువు.. విద్య ద్వారా విద్యార్థులను ధర్మాచరణ వైపు నడిపిస్తాడు. ఆయన నేర్పించే జ్ఞానం ద్వారానే సమాజంలో ధర్మం విస్తరిస్తుందని క్రమశిక్షణ విలసిల్లుతుందని వివరించారు.భావి భారత పౌరుల్ని తయారు చేసే నిత్య శ్రామికులు, నిరంతర జ్ఞాన ప్రదాతలు.. ఉపాధ్యాయులు. అలాంటి గురువులకే స్ఫూర్తి ప్రదాతగా, విద్యార్థి లోకానికి చిరస్మరణీయుడుగా చిర యశస్సు అందుకున్నారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని చెప్పారు. సెప్టెంబర్ 5 ఆయన ఆయన జయంతిని పురష్కరించుకొని గురుపూజోత్సవంగా, ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గంజి ఆర్ ఎజ్రా, నవోదయ స్కూల్ ఉపాధ్యాయిని కె ఆనీరోజ్, జాప్ జిల్లా అధ్యక్షుడు జి షన్ముఖరావు, ఉపాధ్యాయులు జి. నీలంనాయుడు, ఎం మాధవి, ఎం శాంతి, సీహెచ్ అనూరాధ, రాజు, పేట పద్మ, జి. సుభాష్, ఎ శంకరరావు, పి రమేష్, సాహు, అసోసియేషన్ ప్రతినిధులు అరుగుల కుమార్, బమ్మిడి వేణు, ఆకుల కృష్ణ, పరిడాల పద్మభూషణ్ సాయి, గొండు మణికుమార్, గొండు జనార్ధనరావు, ఉర్లాం శివతేజ, వి జోషువా, నీలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 50 మంది స్కూల్ పిల్లకు పుస్తకాలు, పెన్ను పంపిణీ చేసారు.

అప్పుల బాధ తాళలేక వ్యాపారి మృతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : పట్టణంలో డైలీ వ్యాపారం చేసిన బరాటం తాతయ్యలు (57) అప్పుల బాధ తాళలేక బల్వన మరణం చెందారు. మూడు రోజుల క్రితం తాతయ్యలు కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు వీడియోను విడుదల చేశారు. ఎవరికైనా కనిపిం చినట్లయితే సమాచారం అందించాలని అందులో పేర్కొన్నారు. ఆయనకు భార్య ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. మీరు ఇరువురు డిగ్రీ చదువుతున్నారు. భార్యకు క్యాన్సర్ ఉన్న కారణంగా ప్రతి 15 రోజులకు ఆసుపత్రికి తీసుకు వెళు తుంటారు. ఇలా ఉండగా ఏజెన్సీలు ద్వారా సరుకులు తెప్పిం చి పట్టణంలోని అన్ని షాపులకు అందించి డైలీ కలెక్షన్ చేస్తుం టారు. రెండు నెలలుగా ఇంట్లో పరిస్థితులు అప్పుల బాధ తాళలేక చివరకు పట్టణంలోని పెద్ద చెరువు స్మశానం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు శుక్రవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వినియోగించే వాహనం కూడా స్మశానం పక్కనే ఉన్నది. మృతదేహం పరిస్థితిని గమనిస్తే వచ్చింది 25 గంటలు కావస్తుందని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ బయట వ్యక్తులు దగ్గర ఉన్న అప్పుల తో పాటు ఏజెన్సీ వారికి కూడా బకాయి ఉన్నట్టు ఆ ఒత్తిడి తట్టుకోలేక, ఇంట్లో పరిస్థితులు బాగోలేక ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్థానికులు అంటు న్నారు. పోలీసులు శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సరోజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనారోగ్యంతో డబ్ల్యూహెచ్సి రాములమ్మ మృతి

మట్టి ఖర్చులు అందించిన సీఐ

విశాలాంధ్ర - ఆమదాలవలస : శ్రీకాకుళం మహిళా పోలీస్ స్టేషన్‌లో డబ్ల్యుహెచ్సి 1909గా విధులు నిర్వహిస్తున్న బగాది రాములమ్మ అనారోగ్యంతో చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీ వలే హెస్సిగా ప్రమోషన్ వచ్చినట్లు తెలిపారు. భర్త అప్పల స్వామి ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. వారికి ఇరువురు కుమార్తెలు. ఆమె స్వగ్రామం కొత్తవలస కాగా అత్తవారు పొందూరు మండలం కనిమెట్ట. ఆ మృత దేహం స్వగ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి మహేశ్వర రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున మట్టి ఖర్చుల (అంత్యక్రియలకు) నిమిత్తం లక్ష రూపాయల చెక్కును డిసిఆర్బి సీఐ జి శ్రీనివాసరావు ద్వారా రాములమ్మ కుటుంబ సభ్యులకు అందించారు. మృతదేహం వద్ద కుమార్తెల రోదన చూపరులకు కంటతడి పెట్టించింది.

ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : చిన్నారులకు తల్లిదండ్రులే లోకంలో ప్రథమ గురువులని, కాలక్ర మంలో విద్యాబుద్ధులు నేర్పి వారిని తీర్చిదిద్దే బాధ్యతలను సమర్థంగా నిర్వహించే ఉపాధ్యాయులు ఉత్తమ మార్గ నిర్దేశకులని ఎమ్పీపి బోర పుష్ప అన్నారు. శుక్రవారం పట్టణంలో పలు చోట్ల ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులను సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రోటరీ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి ముఖ్య అతిథిగా ఆమె హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరు ఉపాధ్యాయులు లేని సమాజం ఊహించలేనిదని, గురువు బోధనలే శిరోధార్యంగా భావించిన వారు ఉన్నత లక్ష్యాలను అవలీలగా చేరుకుంటారని అన్నారు. అధ్యాపకునిగా ఎందరో జీవితాలను తీర్చిదిద్దిన డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ భారత రాష్ట్రపతిగా అత్యున్నత స్థానంలో నిలిచి కూడా నిస్వార్థమైన సేవలు అందించారని పలువురు వక్తలు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో అన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో పాఠశాల చైర్మన్ డి. కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రేపటానికి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించి, అతని సేవలను వృత్తి పట్ల ఆయన అకింత భావాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఏక్ మినిట్, మ్యూజికల్ చైర్, రంగోలి, ఈటింగ్, అంత్యాక్షరి, వాటర్ గేమ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన కోలాటం గురువు ధనుంజయ చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందించారు. స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి , సెక్రటరీ డి. ఇందిరా రెడ్డిలను ఉపాధ్యాయులు సన్మానించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రొంప బ్రాంచ్ డైరెక్టర్ పుష్పరాజు, స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, రేవతి, సురేఖ, పద్మజ, శ్రీధర్, శంకర్, శాంతి, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, యశోద, మీనా, స్నేహ, పార్వతి, ప్రమీల, శిరీష, సరోజినీ, రవి, కృష్ణ, మేగనాథ్, బాబీ, తనుజ, ఇంట్రాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రెటరీ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. స్వర్ణభారతి పాఠశాలలో పాఠశాల చైర్మన్ చాట్ల తులసీదాసు ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించుకుని అధ్యాపకులను విద్యార్థులు గౌరవంగా శుభాకాంక్షలు తెలిపి గురుభక్తిని చాటుకున్నారు. 21వ వార్డు పరిధి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆ వార్డు ప్రతినిధి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ ముఖ్య అతిధిగా హాజరై అంగన్వాడీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లల చిన్నతనం నుండి వారికి శిక్షణ ఇచ్చే అంగన్వాడీల బాధ్యతలు గొప్పవని, ప్రధమంగా వారి వద్దనే పిల్లలు క్రమశిక్షణ నేర్చుకుంటారని అన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో రెండు రోజులుగా మురుగు కాలువలు శుభ్రత, పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. ఇటీవల కలెక్టర్ స్వప్నల్ దినకర్ పర్యటనలో భాగంగా పంచాయతీలో ఎన్టీఆర్ కాలనీ, భైరవీధిలో మురుగునీటి కాలువ అధ్వానంగా ఉన్నట్లు గుర్తించి ప్రజలతో మాట్లాడారు. పంచాయతీ పరిధిలో కాలువలు వ్యవస్థ మరీ దారుణంగా ఉంటూ రహదారుల పైకి నీరు చేరుతుందని వచ్చిన ఫిర్యాదులు పర్యటనలో చూసిన మేరకు ఆయన సంబంధిత అధికారులపై మండిపడ్డారు. దీంతో కాలువలను వెంటనే శుభ్రం చేయాలని ప్రజలు సీజనల్ వ్యాధులతో అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే పంచాయతీలో ఉన్న ప్రతి వీధిలో డ్రైనేజ్ లో ఉన్న పూడిక తీసి శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగా రెండు రోజులుగా ఈవో వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులతో వివిధ వీధులతో పాటు ఆది ఆంధ్ర వీధులను పరిశుభ్రం కొనసాగిస్తున్నారు. ప్రజలు కష్టాలను గుర్తించి ఎన్నో సంవత్సరాల నుండి పడుతున్న బాధ నుండి విముక్తి కల్పించినందుకు కలెక్టర్కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

మూఢనమ్మకాలను సొమ్ము చేసుకుంటున్నారు..!

విశాలాంధ్ర - పలాస : పల్లెటూరులో ప్రజల మూఢనమ్మకాలను సొమ్ము చేసుకుంటున్నారు కొందరు భూత వైద్యులు. పలాస మండలం కేశుపురంలో రాములు హత్యకు ఇదే ప్రధాన కారణమని చెప్పాలి. తనకు మాత్రమే అద్భుతమైన శక్తులు - ఉన్నాయని... ప్రజలను నమ్మకబలికి వారి అమాయకత్వంను ఆసరాగా చేసుకొని డబ్బులు కాజేస్తున్నారు. కొంతమంది. ఈ కోవకు చెందిన వాడే సంతబొమ్మాలి మండలం బోరుభద్రకు చెందిన దెయ్యమ్మ దాసుడని చెప్పాలి. ఓ కుటుంబం అతగాడి కారణంగా వీధిన పడింది. రైతు పని చేసుకుంటున్న ఓ వృద్ధుడు హత్య కాబడ్డాడంటే ఇందుకు ప్రధాన కారణం ఆ దాసుడనే చెప్పాలి. దాసుడు చెప్పిన మాటలను నమ్మి తులసిరావు కుటుంబం ఆ వృద్ధుడిపై దాడికి పాల్పడింది..ఆధునిక యుగంలో ఎన్నో అద్భుతాలను మనిషి సాధిస్తున్న క్రమంలో ఇలాంటి మాయగాళ్లు చెప్పే మాటలను నమ్మి చాలా మంది వీధిన పడుతున్నారు. సర్వం కోల్పోతున్నారు. మానవ సంబంధాలకు విలువ ఇవ్వకుండా మానవ మృగాలుగా మారిపోతున్నారు. నిజంగా ఒక విషయం గుర్తుంచుకోవాలి. భక్తి పేరుతో కొంతమంది వ్యాపారం చేస్తున్నారు. ప్రజలను భయపెట్టి వారి నుండి డబ్బులు కాజేచేస్తున్నారు. దెయ్యాలు, చేతబడి అని నమ్మబలికి నిండు జీవితాలను బలి తీసుకుంటున్నారు. కేసుపురంలో ఇదే ఘటన జరిగింది. దాసుడు చెప్పిన మాటకు ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోతే... హత్య చేసిన కారణంగా తులసీరావు కుటుంబం కటకటాల పాలయ్యింది. ఇది అలా ఉండగా ఈ కేసు నుండి దాసుడు ను కాపాడేందుకు కొన్ని శక్తులు ప్రయత్నించిన చివరకు కాశీబుగ్గ పోలీసులు ఈ హత్య సంఘటనలో 9వ ముద్దాయిగా గణపతిని చేర్చడం విశేషం.